# కానున్నది

కలువకొలను సదానంద

* * * * * * * * * * * *

అనగనగా ఓరాజ్యం! ఆరాజ్యానికి – మంత్రి కరువైనాడు మంత్రిని ఎన్నుకునే శుభదినం రానేవచ్చింది ఆరాజ్యంలో— మంత్రిని ఎన్నుకునే వాక్కు ఒక్క అదృష్ట దేవతదే! ఏనుగు ఎవడి మెడలో పూలమాల వేస్తే– వాడే మంత్రి!

రాజవీధిలో– ఇసుక వేస్తే రాలనట్లున్న జనసమూహం నడుమ– ఒక చోట జ్యోతిష్కుడొకడు హస్తసాముద్రికం చెబుతూ కూర్చున్నాడు ఆవలిస్తే పేగులు లెక్కబెట్టగల మేధావి అతడు శాస్త్రం కంటే, చేయి చూపించుకుంటున్న వాడి ముఖమే అతనికి ఎక్కువ సహాయకారి!

"అదో! ఏనుగు వచ్చేసింది!" అన్నారెవరో జనంలో త్రొక్కిడి ఎక్కువైంది జ్యోతిష్కుని దగ్గర ఒక్క పిట్టయినా మిగల్లేదు

చింపిరి బట్టలతో, మాసిన గడ్డంతో గోగుపుల్లలాగున్న ఓ మనిషి జ్యోతిష్కుని ఎదుట నిలబడ్డాడు అతని కన్నుల్లో ఏదో పేరాస మెదులుతూండడం జ్యోతిష్కుడు కనిపెట్టాడు "ఓహో! మంత్రిగారా? వందనాలు! రండి! రండి! " అంటూ చేతులు మోడ్చాడు ఈ వింత మాటలు విని, వచ్చినవాడు దిమ్మెరపోయాడు

"అలా ఆశ్చర్యపోతారేం? ఇలా రండి! క్షమించాలి తమపేరు "అన్నాడు జ్యోతిష్కుడు సవినయంగా

"బైరాగి!"

"ఓహోహో! ఏమిపేరు! ఏమిపేరు! "అంటూ జ్యోతిష్కుడు అతని చేతిని అందుకున్నాడు రేఖల్ని పరీక్షించాడు

"దివ్యమైన చేయి! చక్కని రేఖలు! మీకు మంత్రియోగం ఉందండీ బాబూ! మంత్రియోగం ఉంది!."

బైరాగి ఆనందం చెప్పనలవియే కాదు! "నిజంగా నేను మంత్రినై పోతానంటావా?" అంటూ వంద సార్లు ప్రశ్నించాడు

"నా మాట తప్పదు! మంత్రి పదవి మీదే! ప్రజలందరూ మీకు బ్రహ్మరథం పడతారు! మీరు – పూలమాలలు మొయ్యలేక చస్తారు! అప్పటిగ్గానీ తెలయదు, నా సంగతి తమరికి! ఆఁ! "

తాను మంత్రికావడం ఖాయమనుకున్నాడు బైరాగి "అయితే, నిన్ను గుర్తుంచుకుంటాలే! నేను మంత్రినైపోగానే– నిన్ను నా ఆస్థానంలో – ఉండమనే ఏర్పాటు చేస్తానులే! " అంటూ అతడు పైకి లేచాడు

"ఆ సంగతి తరవాత చూసుకుందాంగానీ, ఇప్పటికొక రూక దయచేయిస్తే చాల్లే బాబూ!" అంటూ చేయి చాపాడు జ్యోతిష్కుడు

"ఎలాగూ మంత్రిని కాబోతున్నానుగదా? ఆమాత్రం ఓపిక పట్టలేవూ? " అంటూ బైరాగి సమూహ గర్భంలో లీనమై పోయాడు "వెధవ! నాలుగు డబ్బులు రాల్తాయనుకున్నాను నువ్వే దేవుడు అంటే నూకలే భత్యం!" అంటూ గొణుక్కున్నాడు .. జ్యోతిష్కుడు

జనసమూహంలో కలకలము చెలరేగింది అందంగా అలంకరింపబడిన ఒక ఏనుగు – తొండంతో పూలదండను పైకెత్తి పట్టుకొని, రాజమందిరం నుండి వెలుపలికి వచ్చింది ప్రజలందరూ వీధికి అటూ యిటూ– తప్పుకున్నారు

ఏనుగు చిన్నగా నడిచి వస్తూంది!

జనుల త్రొక్కులాటకు, త్రోపుకు తట్టుకోలేని ఒక బలహీనుడు చాపచుట్టగా వచ్చి, వీధికి అడ్డంగా పడిపోయాడు అతడు– బైరాగి! బైరాగి లేచి నిలుచునే లోపున – గజరాజు అతని కంఠసీమను పుష్పహారంతో అలంకరించేశాడు!

అంతే!.. కనురెప్ప పాటులో– ప్రజాసేన అతని మీదికి ఎగబడింది అసంఖ్యాకమైన పూలదండలతో అతన్ని కప్పి వేశారు ప్రజలు ఒక్క నిమిషానికే– బైరాగి పూలదండలలో మరుగు పడిపోయాడు!

దేవుడు కూడా దిగ్భ్రాంతుడయ్యేలా– బైరాగి శరీరం క్రిందికి వాలిపోయింది! మంత్రిలో చలనమే లేదు. . పూలమాలలన్నీ తొలగించబడ్డాయి ఘోరం! మంత్రిగారిలో ప్రాణవాయువులు లేవు!

జ్యోతిష్కుడు అన్నట్లు– బైరాగి పూలదండల ముసుగులో ఊపిరాడక చచ్చాడో, లేక– తనను వరించిన అదృష్టాన్నీ, అందువలన కలిగిన ఆనందాన్నీ భరించలేక గుండె ఆగి చచ్చాడో? ఏది ఏమైనా– ఒక గర్భదరిద్రుడు మంత్రిగా మరణించాడు! అతనికి అంత్యక్రియలన్నీ – ఘనంగానే జరిగాయి!

.. మరుక్షణం ఏమికాగలదో సెలవియ్యగల విజ్ఞత మానవునికి కాదుగదా– ఆ అదృష్ట దేవతకు కూడా లేదు కొకపోతే– అదృష్టం బైరాగిని ఎందుకు వరిస్తుంది?

